జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
### సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 19 అక్టోబర్ 2025 పేజీలు : 14

2 లో..




## అపూర్వ కలయిక... ఆత్మీయ సమ్మేళనం

2 లో..



## సంపూర్ణ కులగణనతో బిసిలకు న్యాయం చేసేందుకు కృషి -

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

# బంద్ ఫర్ జస్టిస్ పేరుతో
# తెలంగాణ బంద్ ప్రశాంతం

(ప్రజా జ్యోతి)

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో ఈరోజు బంద్ కొనసాగుతోంది. బీసీ సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోగా, వ్యాపార, వాణిజ్య కార్య కలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయి. బంద్‌లో భాగంగా బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు తెల్లవారుజామున 4 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ఎదుట బైఠాయించి నిరసనలకు దిగారు.




## డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ

**విధుల పట్ల నిర్లక్ష్యం... ఉపేక్షించేది లేదు**

**మునగాల అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)**

మునగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సూర్యాపేట డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ చేశారు ,ఆస్పత్రిలో రికార్డులను పరిశీలించారు.కొక్కిరేణి గ్రామానికి చెందిన వ్యాక్సిన్ రిపోర్టు తప్పుగా ఉండటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు, సిబ్బంది నిర్లక్ష్యం వీడి అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు, వైద్యశాల నేషనల్ హైవేపై ఉండడంతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా 24 గంటల వైద్య సేవలు అందించాలని గ్రామస్తులు డి ఎం హెచ్ ఓ ను అడగగా, ఈ విషయం విషయంపై ఉన్నతాధికాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు, వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు, మంచి వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు ,ఆయన వెంట వైద్య అధికారులు పి.రవీందర్, ఉన్నారు





2 లో..

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్‌తో బీసీ సంఘాల ధర్నా

## లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో నిత్య అన్నదానం

**మఠంపల్లి అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**



మఠంపల్లి మండలం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం,మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి ప్రాతఃకాలమున నిత్యాభిషేకములు,నిత్య హెూమములు జరిగినవి. తదుపరి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి కృష్ణమాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది.ఇట్టి కల్యాణంలో పీటలపై పాల్గొన్న దంపతులు డి.నరేందర్ గౌతమ్ వారలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేవాలయం నిత్య అన్నదానంలో 290 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.



2 లో..

## జీవోల పేరిట కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

# అపూర్వ కలయిక... ఆత్మీయ సమ్మేళనం

## - 40 సంవత్సరాల తర్వాత

## అంతా ఒకచోటికీ

**హాలియా,అక్టోబర్18 (ప్రజా జ్యోతి) :**

హాలియా మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1985-86 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అలాగే 1992 విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఉద్యోగ విశ్రాంత భవనం ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.నలుబై సంవత్సరాల తరువాత ఒకచోట చేరి బాల్య జీవితాన్ని గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురయ్యారు.ఆత్మీయ సమ్మేళనం ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఒకచోట కలవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ అలనాటి అల్లరి రోజులను గుర్తు చేసుకుంటూ బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు.పాఠశాల ప్రాంగణమంతా తిరిగి చూసి తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తించుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం ఆనందంగా ఉందని తెలిపారు. తమ కళ్ళముందే చిన్న మొక్కలుగా ఉన్న విద్యార్థులు పెరిగి పెద్దయి వృక్షాలుగా ఎదిగి ఉన్నత స్థాయికి ఎదిగి తను ముందట కనిపిస్తుంటే మనసంత ఆనందంతో నిండిపోయిందని గురువులంతా ముక్తకంఠంతో హర్షం వ్యక్తపరిచారు.మా విద్యార్థులు ఏ స్థానంలో ఉన్న ఉన్నతంగా రాణించి జీవించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా తమ ఎదుగుదలకు కారణమైన విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుడు రామానుజాచార్యులు ని స్మరించుకొని ఆయన పేరు మీద పేద విద్యార్థులకు విద్యను అందించాలనే లక్ష్యంతో ఎంఆర్ సి ఫౌండేషన్ ఏర్పాటు చేయాలన్నది ఈ సమ్మేళన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి ప్రముఖ పారిశ్రామికవేత్త చిట్టిపోలు యాదగిరి పూర్వ విద్యార్థులు కలిసి ఏర్పాటుచేసిన సైకిల్ స్టాండ్ ను ప్రారంభించారు.అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు నరసింహారావు, ప్రభాకర్ రావు,పాండరయ్య, హనుమంతరావు,యాదగిరి రెడ్డి,మోహన్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,మల్లయి ్య,సోమయ ్య,ఎంఈఓ గుండా కృష్ణమూర్తి,పూర్వ విద్యార్థులు చిట్టిప్రోలు యాదగిరి, కాకునూరి వెంకటేశం,నక్క శేఖర్ రెడ్డి,షేక్ జలీల్,కుకడాల ఆంజనేయుల ు,మహేందర్, పాల్వాయి వెంకన్న,గుర్రం శ్రీను, వాడాల వెంకటయ్య,షేక్ మహమ్మద్ హుస్సేన్, వెంకట నారాయణ రెడ్డి,మాల కొండయ్య, నాగిరెడ్డి, చంద్రశేఖర్,గుంజి శీను, నరసింహ, రవీంద్ర చారి,శేఖర్, రవీందర్ రెడ్డి,అశోక్,వెంకట్ రెడ్డి, ఆదిరెడ్డి, జితేందర్ రెడ్డి,సైదయ్య, అన్నపూర్ణ శ్రీదేవి,జ్యోతి,నాగలక్ష్మి, యాదమ్మ విజయ ,పద్మ,ఆశా బేగం, సులోచన మంగమ్మ ు పాల్గొన్నారు.

# సంపూర్ణ కుల గణన తో బిసిలకు న్యాయం చేసేందుకు కృషి - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

## బంద్ కు మద్దతుగా భారీ ర్యాలీ

**మిర్యాలగూడ, అక్టోబర్ 18,( ప్రజాజ్యోతి ):**



సంపూర్ణ కుల గణనతో బీసీలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)అన్నారు. శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ ఫర్ జస్టిస్ కు మద్దతుగా భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ల పిలుపుమేరకు బిసి బంద్ కు పూర్తి మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయాన్ని అందించాలని రాహుల్ గాంధీ లక్ష్య సాధనలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలమైన సంకల్పంతో దేశంలోనే మొట్టమొదటిసారి సంపూర్ణ కుల గణన నిర్వహించి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు అందించేందుకు ప్రత్యేక బిల్లును తీసుకురావడం జరిగిందన్నారు. కానీ బిజెపి రెండు నాలుకల ధోరణి అవలంబిస్తుందని, గత 10 ఏళ్ళు తెలంగాణలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఈనాడు బీసీ ప్రయోజనాల గురించి మాట్లాడలేదని, ఇప్పుడు కొత్తగా వారిపై కపట ప్రేమను కురిపించడం హాస్యాస్పదమన్నారు. బీసీలకు సముచిత స్థానం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తుంటే, అనవసర కేసులతో బీసీలకు దక్కాల్సిన గౌరవాన్ని దక్కనియకుండా కొందరు ప్రయత్నిస్తున్నారని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు దక్కేంతవరకు కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, ఆలగడప గిరిధర్, పోలగాని వెంకటేష్ గౌడ్, రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, పాతూరి శరత్, రవి నాయక్, నాగు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ తో బీసీ సంఘాల ధర్నా

**చింతలపాలెం అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి) :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో చట్టసభలు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ చింతలపాలెం మండల కేంద్రంలో బీసీ బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ బంద్ కు అన్ని పార్టీలు మద్దతు ఇవ్వడంతో బంద్ ప్రశాంతంగా ముగిసింది. పలు షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ముఖ్యంగా వామపక్షాల ఆధ్వర్యంలో బంద్ కొనసాగింది. ఈ సందర్భంగా చింతల దగ్గర నిర్వహించిన బంద్ లో సిపిఎం ప్రధాన కార్యదర్శి జంగాల పుల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ, కేంద్రంలో బీజేపీ పార్టీ రెండూ కూడా బీసీల రిజర్వేషన్ విషయంలో ద్వంద వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు. 42 శాతం ఇవ్వాలనేది ఎవరు? అడ్డుపడుతున్నది ఎవరు? అన్న ప్రశ్నకు ప్రజలే సమాధానం కోరుతున్నారని ఆయన అన్నారు. పార్లమెంటులో, రాజ్యసభలో బీసీల రిజర్వేషన్లకు అనుకూలంగా రాహుల్ గాంధీ ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తే కేంద్రంపై ఒత్తిడి పెరుగుతుందని, అటువంటి ప్రయత్నాలకు సిపిఎం పార్టీ, కేంద్ర కమిటీ కూడా పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్, బీసీ సంఘాలు తదితరులు పాల్గొని బంద్‌కు మద్దతు తెలిపారు.

# జీవోల పేరిట కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్

## బిసి మద్దతు ర్యాలీలో బి ఆర్ఎస్ నాయకుల ఆరోపణ

**మిర్యాలగూడ, అక్టోబర్ 18,( ప్రజాజ్యోతి ):**

42 శాతం రిజర్వేషన్ లు అంటూ జీవోల పేరిట కాంగ్రెస్ సర్కార్ బీసీలను మోసం చేస్తుందని బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు అన్న భీమోజు నాగార్జున చారి అన్నారు. శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కు మద్దతుగా భారీ శ్రేణులతో పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మసి పూసి మారేడు కాయ చేస్తున్నదన్నారు. స్థానిక సంస్థలలో 42 శాతానికి రిజర్వేషన్లు పెంచుతూ జీవో 9 జారీ చేసి రాత్రికి రాత్రి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయటం కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకంత హడావుడి అంటూ సుప్రీంకోర్టు ప్రశ్నించిందని, దీంతో వారి డ్రామాలు బట్టబయలు అయ్యాయి అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు తెలంగాణ ఉద్యమం తరహాలో బీసీ ఉద్యమాన్ని చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జక్రిపోతుల రాములు గౌడ్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కట్ట మల్లేష్ గౌడ్, ఐల వెంకన్న, వజ్రం, ఈశ్వర చారి, ఎండి షోయబ్, ప్రకాష్ నాయక్ వీర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్లు గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**వలిగొండ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

కల్లు గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.శనివారం మండలకేంద్రంలో ఓ ప్రైవేటు ఫంక్షన్ హాలులో నిర్వహించిన మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కల్లు గీతా కార్మికులకు ప్రభుత్వం వేలంపాటల విధానం రద్దుచేసి సొసైటీలు ఏర్పాటు చేయాలని,కార్మికులకు చెట్టుపై హక్కు కల్గి ఉండాలని,భూస్వాముల ఆగడాలు అరికట్టాలని వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు 4 వేల పెన్షన్ అందజేయాలని, కార్మికులకు వృత్తిలో ఉపాధి లేక బతుకుతెరువు కోసం పట్టణాలకు వలస బాట పడుతున్నారు. నందనంలో నీరా మరియు తాటి ఉత్పత్తుల ప్రాజెక్టు ప్రారంభించాలి. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. గీతా కార్మికులకు బీసీ కార్పొరేషన్ ద్వారా వడ్డీ లేనీ రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బోలగాని జయరాములు,రాగిరి కిష్టయ్య ,మద్దెల రాజయ్య,గాజుల ఆంజనేయులు, తూర్పునూరి శంకరయ్య, కొండూరు సత్తయ్య, అంజయ్య, మద్దెల మారయ్య, గంధమల్ల గోపాల్, లోడి మల్లయ్య, సొసైటీ అధ్యక్షులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ల పోరు.. తెలంగాణ బంద్ విజయవంతం

**- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బీసీలు పట్టు**

**- "బంద్ ఫర్ జస్టిస్" పేరుతో తెలంగాణ బంద్ కు పిలుపు**

**- బంద్ కు బీఆర్ఎస్ సహా పలు రాజకీయ పార్టీలు సంఘాల మద్దతు**

**గుండాల అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి):**



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న



ప్రధాన డిమాండ్ తో ఈరోజు బంద్ కొనసాగుతోంది బీసీ సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు మండలం వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోగా వ్యాపార కార్యకలాపాలు సైతం ఎక్కడికి అక్కడ ఆగిపోయాయి. బంద్ లో భాగంగా బీసీ సంఘాలు వివిధ రాజకీయ పక్షాల నాయకులు రోడ్డుపై బైఠాయించి నిరసనలకు దిగారు. దీనితో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోయాయి. బంద్ కు కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీలు సంపూర్ణ మద్దతు వ్యాపారస్తులు ప్రభుత్వ కార్యాలయాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. దీంతో మండలంలో దుకాణాలు విద్యాసంస్థలు మూతపడ్డాయి ఈ కార్యక్రమంలో మండల నాయకులు స్వచ్ఛందంగా బందులో పాల్గొన్నారు.

## మునుగోడు లో అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీల బంద్ విజయవంతం



**మునుగోడు, అక్టోబర్, 18, (ప్రజా జ్యోతి)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు నిర్వహించాల స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని శనివారం మునుగోడు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర బెటాయించి అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీ ల కు మద్దతుగా బంద్ ను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు, పాఠశాలలు, వ్యాపార సంస్థలు, పలు సంస్థలు స్వచ్ఛందంగా మూసేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీల బంద్ నుద్దేశించి42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత హైకోర్టు స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకం. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇవ్వడం , జరిగిందని మాట్లాడారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

**కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి**

**సిపిఐ(ఎం) డిమాండ్**

**నార్కట్ పల్లి, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి )**

:బీసీలకు 42% రిజర్వేషన్లపై పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ చేర్చాలని శనివారం నార్కట్ పల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ కార్యాలయాలు,విద్యాసంస్థలు, కాలేజీలు, వ్యాపార సముదాయాలు,బందు చేయడం జరిగింది, అనంతరం బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, చెరుకు పెదులు మాట్లాడుతూ/.. బీసీలకు 42% రిజర్వేషన్ రాకుండా బిజెపి అడ్డుకుంటుందని అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని ఆరు నెలలైనా కేంద్రం స్పందించలేదని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్ ను



ఆమోదించి గవర్నర్ కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని, రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో9ని విడుదల చేసిందన్నారు. ఆ జీవో పై హైకోర్టు స్టే విధించిందని, ఆ స్టేను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే ఆ పిటిషన్ ను తిరస్కరించిందన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉందని, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాల్సింది బిజెపి ప్రభుత్వం అయినా ఓట్ల కోసం రోడ్లు ఎక్కి ధర్నాలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్ కుమార్, కుమ్మరి శంకర్, దండు రవి,ఆమనగంటి ఐలయ్య, బొల్లెద్దు సైదులు, సోమనబోయిన సైదులు, చారి మిరియాల రాములు, గోపాల్, తాపీ మేస్త్రీలు, కార్మికులు పాల్గొన్నారు.

## సాగర్ లో బిసి బందుకు సంపూర్ణ మద్దతు

**అఖిల పక్షా రాజకీయ పార్టీ నాయకులు బందుకు మద్దతు**

**బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్**

**నాగార్జునసాగర్ అక్టోబర్ 18 ప్రజా టజ్యోతి)**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘాల నాయకుల బంద్ పిలుపులో భాగంగా శనివారం నాగార్జున సాగర్ నందికొండ పట్టణంలో అఖిలపక్ష రాజకీయ నాయకుల సంపూర్ణ బంద్ విజయవంతంగా కొనసాగింది,నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హిల్ కాలనీ పైలాన్ కాలనీలలో ప్రశాంతంగా జరిగింది,బీసీ జేఏసీ మరియు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో స్థానిక నాట్కో ట్రస్ట్ ను వ్యాపార సంస్థలు ప్రభుత్వ సంస్థలు విద్యాసంస్థలు బ్యాంకులు అన్నీ బంద్ చేసరు



అనంతరం ఇందిరాగాంధీ సర్కిల్ నందు ధర్నా రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ బీసీలకు 42% రిజర్వేషన్ వచ్చేవరకు ఈ పోరాటం ఆగదు అన్నారు, ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి బీసీలకు రిజర్వేషన్ అమలయ్యే విధంగా చూడాలని కోరారు,ఈ కార్యక్రమంలో బిసి జేఏసీ అఖిలపక్ష నాయకులు హీరే కార్ రమేష్ జి,భూష రాజుల కృష్ణయ్య. మాయకోటి శంకర్.మంజుల జనార్ధన్నాయకులు.శ్రీనివాస్ సత్యనారాయణ ఉక్కు.ఆర్ ఎల్ ప్రసాదు.శ్రీనివాస చారి.వెంకన్న ముదిరాజు చంద్రయ్య యాదవ్.దుర్గయ్య. రామకృష్ణారెడ్డి.వల్లపూర్ నాగర్జున.హరి చందు,ఆదాస్ విక్రమ్ నాయకులు రామదాసు.జిటి రాజు. తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి : వెంకటరెడ్డి.

**నడిగూడెం ,అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:**

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న 500 రూపాయలు బోనస్ పొందాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి కోరారు.శనివారం నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో కరివిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకొని ప్రభుత్వ అందిస్తున్న మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ గోసుల రాజేష్, ఏవో గోలి మల్సూర్, ఆర్ఐ గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి లింగారెడ్డి, రణబోతు విశ్వనాథరెడ్డి,గుండు శ్రీనివాస్,దున్న శ్రీనివాస్, మిడిదొడ్డి శ్రీనివాస్,ఏఈఓ లు ఉప్పయ్య,మౌనిక సీఈఓ శ్రీనివాసరావు,మాజీ వార్డు సభ్యులు,రైతులు, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు..



## నూతన కార్యవర్గం ఎన్నిక

**కోదాడ టౌన్, అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి):**

కోదాడ 1104 ఎలక్ట్రిసిటీ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శు క్రవారం రాత్రి స్థానిక నాదెళ్ల సత్య అనంతలక్ష్మి నివాసంలో యూనియన్ రాష్ట్ర సెక్రటరీ సాయిబాబా అధ్యక్షతన ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. కార్మికుల సమస్యలప్పుడు యూనియన్ నాయకులు ముందుండి వారి సమస్యలపై నిరంతర పోరాటం చేసినప్పుడే యూనియన్ బలోపేతం అవుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.జిల్లా అధ్యక్షులు నేతకాని వెంకన్న, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాదెళ్ల బాలకృష్ణ, ఆధ్వర్యంలో జరిగినది ఎన్నికలో అధ్యక్షుడిగా కుతుంబాక భాస్కర్, కార్యదర్శిగా వీరేపల్లి మధుసూదన రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ వీ నరసింహారెడ్డి, అడిషనల్ సెక్రటరీ కుంట వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన వారిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కే వేణు, యాదగిరి నాయుడు, కే వెంకటేశ్వర్లు, ఎన్ వెంకటయ్య పాల్గొన్నారు.



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది బీజేపీ...

**హాలియా,అక్టోబర్18(ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది బీజేపీ ప్రభుత్వం అని జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్ అన్నారు.శనివారం హాలియా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బిల్లుకు మద్దతుగా శాంతియుతంగా బంద్ నిర్వహించి ప్రధాన కూడలిలో వంటావార్పు కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో కుల సర్వేలకు ఆద్యులు రాహుల్ గాంధీ అని కొనియాడారు.ఎన్నికల సందర్భంగా కామారెడ్డి డిక్లరేషన్ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు.బీసీ బిల్లుకు బీజేపీ నేతలు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి బయటకు వచ్చి మోకాళ్ళ అడ్డుతున్నారని ఆరోపించారు. బీజేపీ బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నారని వ్యాఖ్యలు చేశారు.రాహుల్ గాంధీ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు.కార్యక్రమానికి మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్



రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి కోటా నాగిరెడ్డి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,పిల్లి ఆంజనేయులు,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్,పొదిల కృష్ణ,వెంపటి శ్రీనివాస్,చవ్వాకుల రాజు,గడ్డం రమణయ్య,నామిని సుధాకర్, కాకునూరి చిన్నారాయణ గౌడ్, గొర్ల ఈదయ్య,తన్నీరు పుల్లయ్య, శ్రీకాంత్,మహేష్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లిలో మిస్సింగ్ కేసు నమోదు

**చింతపల్లి అక్టోబర్18 (ప్రజాజ్యోతి)**



చింతపల్లి మండలంలోని వ్యక్తి అదృశ్యం కావడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం అంతంపేట గ్రామానికి చెందిన పోలె కోటయ్య (42) తండ్రి అంజయ్య కొన్ని రోజులుగా మతిస్థిమితం సరిగ్గలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే కోటయ్య చింతపల్లి మండలంలో ఉన్న తన చెల్లె ఇంటికి వచ్చి ఎవరికి చెప్పకుండా ఈ నెల 11న చింతపల్లి మండల కేంద్రంలో ఆటో ఎక్కి ఎక్కడనో వెళ్ళిపోయాడని కుటుంబ సబ్యులు పోలీసులకు పిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు.దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు. పై ఫొటోలో కనిపిస్తుం వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే 8712670230 ఈ నంబర్ కి సమాచారం ఇవ్వాలని కోరారు.

# అఖిల పక్ష పార్టీ ల ఆధ్వర్యంలో బీసీ బంద్ ప్రశాంతం

## మద్దతు తెలిపిన ముస్లిం జేఏసీ నాయకులు



**భువనగిరి,అక్టోబర్ 18**

(ప్రజాజ్యోతి)తెలంగాణ రాష్ట్రం లో బిసిలకు 42%రిజర్వేషన్ కల్పించాలని,బంద్ కు పిలుపునిచ్చిన బీసి సంఘం నాయకులు..బంద్ లో పాల్గొన్న అఖిల పక్షం నాయకులు,బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన ముస్లిం జేఏసీ నాయకులు.అన్ని పార్టీ లు



కలిసి భువనగిరి పట్టణం లోని ప్రభుత్వ కార్యాలయాలు వాణిజ్య వ్యాపార సంస్థ లను విద్య సంస్థ లను బంద్ చేయించారు.కొంతమంది స్వచ్ఛందంగా తమ షాపులను మూసి బంద్ పాటించారు.ఈ సందర్బంగా అఖిల పక్ష పార్టీ ల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిసిలకు 42%రిజర్వేషన్ ప్రకటించే వరకు ఉద్యమం కొనసాగు తుందని అన్నారు. తెలంగాణ ఉద్యమం కూడ భువనగిరి నుండి ప్రారంభం అయిందని గుర్తు చేశారు. బిసిలకు జనాభ ప్రకారం 42%రిజర్వేషన్ ప్రకటించాల్సిందేనని తెలిపారు.అలాగే సిగ్గు లేకుండ బీజేపీ కూడ బంద్ లో పాల్గొనడం విడ్డురంగా ఉందని అన్నారు.రిజర్వేషన్ ప్రకటించడం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో లేదని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేతిలో ఉందని తెలిపారు.. పార్లమెంట్ లో బీసీ బిల్లును వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమం లో వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు ముస్లిం జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# అంతయ్య మృతి పార్టీకి తీరని లోటు : భూత్కూరి వెంకటరెడ్డి.



**నడిగూడెం, అక్టోబర్ 18, ప్రజా జ్యోతి:**

బృందావనపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకుడు మండవ అంతయ్య మృతి పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూత్కూరి వెంకటరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని బృందావనపురం గ్రామంలో మృతుడు అంతయ్య నివాసం వద్ద నిర్వహించిన దశదినకర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో కాగిత రామచంద్రపురం పిఏసిఎస్ చైర్మన్ గోసుల రాజేష్, నడిగూడెం పిఏసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,దున్నా శ్రీనివాస్,బొడ్డు గోవర్ధన్, ముదిరెడ్డి వెంకటరెడ్డి, వేల్పుల సోమయ్య, పుట్టా శ్రీను,కత్తి విజయ్,గుండు విజయరామరావు, మండల చంద్రయ్య, కంభంపాటి శ్రీనివాస్, మాతంగి ఉన్నారు.

## బీసీ బంద్ కీ మనం స్వచ్ఛంద సంస్థ మద్దతూ తెలుపుతూ అన్నదానం

నార్కెట్ పల్లి, అక్టోబర్ 18( ప్రజా జ్యోతి ): తెలంగాణలో బీసీ రాజ్యాధికారం వచ్చేదాకా తెలంగాణలోపోరాటం చేస్తామని బీసీ నాయకులు స్పష్టం చేశారు నార్కెట్ పల్లి మండల ఆధ్వర్యంలో నార్కెట్ పల్లి బస్ స్టాండ్ వద్ద శనివారం బీసీ నాయకులు కాంగ్రెస్ నాయకులతో కలిసి రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు, వారికి మనం స్వచ్ఛంద సంస్థ 414వ రోజున 200మందికి అన్నదానం చేయడం జరిగింది. నేతలు మాట్లాడుతూ బీసీ హక్కుల సాధన కోసం ఎంత దూరమైనా వెళ్తామని స్పష్టం చేశారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగ బద్ధంగా పోరాడుతామని చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బిజెపి బి ఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించింది ఈ కార్యక్రమంలో నార్కెట్ పల్లి మండల అన్ని పార్టీల నేతలు పాల్గొన్నారు.



# నడిగూడెంలో బంద్ నిర్వహిస్తున్న ఆఖిల పక్ష నాయకులు.

**నడిగూడెం, అక్టోబర్ 18, ప్రజాజ్యోతి:**

బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లకు చట్ట బద్ధత కల్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం నడిగూడెం మండల కేంద్రంలో రాష్ట్ర బీసీ ఐకాస ఇచ్చిన తెలంగాణ బంద్ పిలుపు మేరకు నడిగూడెంలో అఖిలపక్ష పార్టీల నాయకులతో కలిసి బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠ శాలలు,బ్యాంకులు, దుకాణాలను బంద్ చేయించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్, దున్నా శ్రీనివాస్, వేపూరి సుధీర్ కుమార్,బాణాల నాగరాజు,గుండు విజయరామారావు, కాసాని శివకృష్ణ, గుండు మహేందర్ గౌడ్,దున్నా లింగయ్య, కత్తి విజయ్,శ్రీరాముల శ్రీనివాస్,కాసాని గోపినాధ్, ఎలుగూరి నాగరాజు,ఎలుగూరి సతీష్,షేక్ మౌలాన,సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, నాయకులు కోరట్ల శ్రీను,టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు,పార్టీ నాయకులు దేవరంగుల వీరన్న, బిఆర్ఎస్ నాయకుల ం అనంతుల ఆంజనేయులు, అనంతుల మహేష్, నూనె నాగన్న,బోనగిరి ఉపేందర్,దాసరి శ్రీనివాస్,జలీల్ అహ్మద్,ఉదయ్ భాస్కర్,మేకల వీరబాబు,తంగేళ్ల లింగయ్య,శ్రీరాముల శేషయ్య,శ్రీరాముల సైదులు,పోలంపల్లి వెంకటేశ్వర్లు,గంటె పంగు సుదీప్,వీర గోవిందు,మేకల శ్రీను, ఎమ్మార్పీఎస్ నాయకులు పందిటి నవీన్ కుమార్,అఖిల పక్ష పార్టీల నాయకులు పాల్గొన్నారు.



# విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ శైలజ పాత్ర అభినందనీయం..

**హాలియా,అక్టోబర్18(ప్రజా జ్యోతి) :**

విద్యార్థులను క్రమశిక్షణ సమయపాలన యూనిఫామ్ ధరించడం లాంటి విషయాలలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్ శైలజ పాత్ర అభినందనీయమని అనుముల మండల విద్యాధికారి



గుండా కృష్ణమూర్తి అన్నారు.శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హాలియాలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలుగా పదోన్నతి పొందిన శైలజకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. అంకితభావంతో పనిచేస్తూ ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులను తీర్చి దిద్దడంలో శైలజ టీచర్ కృషి గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా పదోన్నతి పొందిన శైలజ టీచర్ మాట్లాడుతూ విద్యాలయమే మన ఇల్లుగా విద్యార్థులే మన పిల్లలుగా విద్యాబోధన చేసినప్పుడు మనకు సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.అనంతరం ఉపాధ్యాయురాలు శైలజను ఘనంగా సన్మానించారు. కార్యక్రమ ంలో సైదులు, నరసింహారె డ్డి,రామకృష్ణారెడ్డి, వెంకట్రాంరెడ్డి, అరవింద్,నోవా, రవీందర్,అంజయ్య,చంద్రయ్య, సైదిరెడ్డి,ముజాహిద్ అలీ,రవి, నాగేశ్వరరావు,సుందరయ్య, ప్రసాద్,పా ర్వతమ్మ,కృష్ణవేణి శకుంతల, శ్రీదేవి ,వసంత,మాధవి , పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, స్టేషనరీ, స్టడీ మెటీరియల్స్ పంపిణి

**అనంతగిరి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**

మండల పరిధి లోని మొగలాయికోట ప్రాథమిక పాఠశాల పూర్వపు విద్యార్థి అయిన చిక్కుళ్ళ చరణ్ ప్రసాద్ ఆధ్వర్యంలో తను చదువుకున్న మొగలాయికోట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థిని విద్యార్థులకు సుమారు 30 వేల రూపాయల విలువైనటువంటి స్కూల్ బ్యాగ్స్, స్టేషనరీ




ఐటమ్స్ మరియు ఎన్.ఎం.ఎం.ఎస్ స్టడీ మెటీరియల్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా పాఠశాలలో చదువు సంబంధించి విద్యార్థులకు ఏది అవసరం ఉన్న తను సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రావు , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల,పాఠశాల యాజమాన్యం, పాఠశాల పూర్వపు విద్యార్థులు వీరబ్రహ్మాచారి ,నరసింహారావు,రంగమ్మ, శ్రావణి ఉమాదేవి, రాజేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై బిజెపి దొంగ వైఖరి ని ఖండించాలి.....

**బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు పార్లమెంట్ లో చట్టం చేయాలి.**

**బీసీ రిజర్వేషన్ పై రాజ్యాంగం కల్పించిన9వ షెడ్యూల్లో చేర్చాలి.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు**



**మోతె అక్టోబర్ 18( ప్రజా జ్యోతి ):**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో బిజెపి వ్యవహరిస్తున్న దొంగ వైఖరిని ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు సాలయ్య డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా మోతే మండల కేంద్రంలో ఖమ్మం- సూర్యాపేట రోడ్డుపై కాంగ్రెస్, సిపిఎం, బీసీ సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండు వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతులు ఆమోదించకుండా బిల్లును పక్కకు పెట్టడం దురదృష్టకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేయకుండా అడ్డుకుంటూ తెలంగాణలో మాత్రం బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని బిజెపి చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుపడుతుంది బిజెపి ప్రభుత్వమే అన్నారు.77 ఏళ్ల భారతదేశ స్వాతంత్రంలో వెనుకబడిన తరగతులకు స్థానిక సంస్థల్లో సరైనరిజర్వేషన్లకేటాయించకుండా తీవ్రమైనఅన్యాయానికి గురి చేస్తూ ఆర్థికంగా సామాజికం గారాజకీయంగాఅనగతొక్కుతున్నారు,తెలంగాణలో రాజుకున్న బీసీ రిజర్వేషన్ల ఉద్యమం కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి శగతగిలే విధంగా ప్రజలంతాఐక్యంగా ఉద్యమించాలనిపిలుపునిచ్చారు,రాష్ట్ర శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ ఆమోదిస్తూనే కేంద్రంలో మాత్రం అడ్డుకుంటున్నదని, బీజేపీ పార్టీ నాయకులు, ఎంఎల్ఏలు, ఎంపీలు, కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు, రాష్ట్రపతికి పంపితే ఉద్దేశ్యపూర్వకంగానే ఎలాంటి ఉత్తర్వులురాకుండా, బీసీలకురిజర్వేషన్లు అమలు కాకుండాకేంద్రప్రభుత్వం అడ్డుకుంటున్నటున్నదని విమర్శించారు.దీని ఫలితంగా స్థానిక సంస్థలు ఎన్నికలు కూడా వాయిదా పడ్డాయన్నారు.ఈబిల్లుపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లీగల్‌గా సుప్రీంకోర్టులో పోరాడుతూనే, అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వంపై పోరాడితేనే సమస్యపరిష్కారమవుతుందని చెప్పారు.ఈ దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అయిత బోయిన వెంకన్న, బొల్లం నారాయణ, కారింగుల కనకయ్య, రాపర్తి కాటమయ్య, బొడ్డు నరసయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య, చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శ్రీను, షేక్ జహీనాభి, ములుకూరి మణెమ్మ, మేకల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

**మునగాల అక్టోబర్ 18 ప్రజా జ్యోతి**

మునగాల మండల కేంద్రంలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం 18 తారీకు నుండి వచ్చేనెల గురువారం 27వ తారీకు (41 రోజులు) వరకు అయ్యప్ప మాల ధారణ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్నీ నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తెలిపారు. ఇట్టి అన్నదాన కార్యక్రమానికి 41 రోజులపాటు 41000 రూపాయలను నల్లపాటి శ్రీనివాస్ ప్రమీల దంపతులు, శ్రీ లక్ష్మీ చికెన్ సెంటర్ (నలబోలు కృష్ణారెడ్డి బ్రదర్స్) కోదాడ వాస్తవ్యులు 31,000 రూపాయలను, 41 రోజులకు సరిపడా ఇస్తారా ఆకులు కుంచం హరికుమార్ సుధారాణి దంపతులు, 41 రోజులపాటు భూతం వెంకటేశ్వర్లు మంగమ్మ దంపతులు (కనకదుర్గ మిల్క్ సెంటర్) పెరుగు, అక్కినేపల్లి రవి సోమలక్ష్మి వారి మనవడు వాయుపుత్ర వైకుంఠ రామ్ 50 కేజీల కందిపప్పు వాగ్దానం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడక మల్ల శ్రీను గురు స్వామి తెలిపారు. అదేవిధంగా దేవాలయంలో నైవేద్య సమర్పించే సమయంలో స్వామివారికి నివేదన మేళం వాయించే విధంగా వేట శివాజీ నాగలక్ష్మి దంపతులు కుమార్తె వైష్ణవి కుమారుడు లిఖిత్ లు 18116 రూపాయల విలువగల మేళం ను ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఇంకా ఎవరైనా దాతలు అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని అనుకుంటే ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేయాలని, ఇప్పటివరకు సహకరించిన దాతలకు ఆ అయ్యప్పస్వామి యొక్క కరుణాకటాక్షాలు ఉండాలని అన్నారు. శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో 157 మంది అయ్యప్ప మాలధారణ స్వాములు పాల్గొన్నారు.



# అనంతగిరి ఎన్టీఆర్ చౌరస్తా లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్

**అనంతగిరి ,అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)బీ**



మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్ ను జరిపారు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ లకు అన్యాయం చేసి ఎన్నికల సమయంలో వారికి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని గద్దెనెక్కి ఆ తరువాత వాళ్ళను గాలికి వదిలి అధికారానందం పొందుతున్నారని బీసీ లకు 42% రిజర్వేషన్ జరగదు అని తెలిసే కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు హామీ ఇచ్చి బీసీ లకు మోసగించి వాళ్ళను గాలికి వదిలేసినారు.ఇప్పుడు హైకోర్టు,సుప్రీంకోర్టు రిజర్వేషన్ అమలు చేయడం లేదని డైవర్షన్ రాజకీయాలు చేస్తే యూరియా, తులం బంగారం, మహిళలకు 2500 రూపాయలు, యాసంగి బోనస్, రైతు భరోసా ఇవ్వలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తే ఇవన్నీ మరచిపోతారు అని ముందే ఉహించి స్థానిక ఎన్నికలకు వెళ్ళవచ్చు అని అప్పుడు సర్కార్ మీద తిరుగుబాటు ఉండదని గ్రహించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానందం పొందుతూ ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తనకి తానే సాటి అని అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్ లు ఆరోపించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అఫ్జల్ ,పార్టీ సీనియర్ నాయకుడు పందిరి వీరయ్య, మోజెష్, ఎస్ సి సెల్ అధ్యక్షులు లక్ష్మలా, వెంకటప్పయ్య,అనంతగిరి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా బోస్, గరిడేపల్లి సైదులు,గ్రామ శాఖ అధ్యక్షులు పూర్ణచంద్రరావు ,సుధాకర్, కాకాని వెంకటేశ్వర్లు,కంటూ శ్రీకాంత్,శ్రీను,బాబు,జయరాం, కాసిం,గురవయ్య,దొంగరి నాగేశ్వరావు, చల్లమయ్య,మట్టపల్లి శ్రీను,అజ్మీర శ్రీను,భూక్యా కోటేశ్వరావు, గుగులోతు సైదా,బెల్లంకొండ ఏడుకొండలు, రామారావు, యాకుబ్, అన్ని గ్రామాల మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు, గ్రామశాఖ అధ్యక్షులు,కార్యదర్శులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బందులో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**రామన్నపేట అక్టోబర్ 18 ప్రజా జ్యోతి**

రామన్నపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని విద్య ఉపాధిలో బీసీ సబ్ ప్లాన్ కాంట్రాక్టుల్లో 42 శాతంవాటా హామీ ఇచ్చి మోసపూరిత వాగ్దానాలు చేసి అధికారంలోకి రావడం జరిగింది అధికారంలోకి వచ్చి 22 నెలలు గడిచిపోతున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని అమలు చేయకుండా కాలయాపన చేస్తూ బీసీలను మోసం చేయడం జరుగుతుంది కావున ఈరోజు బందు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్ పున్న వెంకటేశం జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం బద్దుల రమేష్ అంతటి రమేష్ ఎస్కే చాంద్ నాయకులు కోనూరు శ్రీనివాస్ పోతరాజు శంకరయ్య మిర్యాల మల్లేశం బొడ్డు అల్లయ్య ఆవుల శ్రీధర్ గర్దాస్ విక్రమ్ గుండాల రాంబాబు జెట్టి సైదులు ఎండి ఆజాద్ ముక్కాముల నరేందర్ బొడ్డుపల్లి రాజు మోటి రవీందర్ బొలుగుల కృష్ణ కేస వీరస్వామి మోటి నరేష్ వంగాల యాదయ్య వర్కల రమేష్ నల్ల సైదులు ఎండి అంజద్ గట్టు శేఖర్ గట్టు నరేష్ గాదె శంకర్ నోముల శంకర్ రాము నరేష్ రాజు శంకరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# అయ్యప్ప కోవెలలో అన్న ప్రసాద వితరణ

**అనంతగిరి ,అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**



మండల కేంద్రంలో తెలంగాణా శబరిమల గా పేరుగాంచిన అనంతగిరి శ్రీ అయ్యప్ప సన్నిధిలో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి సూచనలతో దీక్షా ధారణ స్వాములకు శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణ పన్నెండవ (12) రోజు సుమారుగా 570 మందికి పైగా స్వాములు భిక్ష స్వీకరించినారు. అన్నప్రసాద వితరణ దాతలుగా హైదరాబాద్ వాస్తవ్యులు కోదాటి సతీష్ బాబు,లక్ష్మీ చరిత దంపతులు వ్యవహరించినారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు గురుస్వామి, గాదం లింగయ్య, యరసాని మన్మధ కుమార్,యరసాని రవి,చుండూరు గురునాధం స్వామి,పి. నరసింహారావు, ఐ.వెంకటేశ్వర్లు,గాదం శ్రీను,కొండపల్లి కిషన్ రావు, తదితర స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# సంస్థాన్ నారాయణపురం మండలంలో బంద్ సంపూర్ణం

**సంస్థాన్ నారాయణపురం,**

అక్టోబర్ 18, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా బీసీల బంద్ సంపూర్ణంగా జరిగింది. బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన బంద్ పిలుపులో భాగంగా శనివారం ఉదయం నుంచే బీసీ సంఘాల నాయకులు, అన్ని పార్టీలు, యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో సంపూర్ణంగా బంద్లో పాల్గొన్నారు. అన్ని వ్యాపార వ్యాణిజ్య కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు కళాశాలలు బంద్లో పాల్గొన్నాయి. స్థానిక చౌరస్తాలో బైఠాయించారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన విద్యా ఉద్యోగ రాజకీయాలలో రిజర్వేషన్లు దొరికే వరకు బీసీల పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అంతకుముందు మండల కేంద్రంలో గ్రామాలలో నిరసన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి గణం నరసింహ, మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్, మండల అధ్యక్షుడు బొల్లెపల్లి లక్ష్మణ్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు బచ్చనగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, ఎండి అక్బర్ అలీ, వీరమల్ల వెంకటేశం, ఉప్పల లింగస్వామి, ఏపూరి సతీష్, బచ్చనగోని దేవేందర్ యాదవ్, వంగరి రఘు, సూర్య పెల్లి శివాజీ, భాస్కర నరసింహం, నందగిరి జగత్ కుమార్, వెంకటయ్య, దొంతగోని పెద్దలు, జి శ్రీనివాసచారి, చింతకాయల నరసింహ, శివశెట్టి లాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన బిసి ల బంద్ పర్ జస్టిస్

మిర్యాలగూడ, అక్టోబర్ 18,( ప్రజాజ్యోతి ): 42 శాతం బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా ఇవ్వాలన్న డిమాండ్ తో శనివారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ ఫర్ జస్టిస్ మిర్యాలగూడ నియోజకవర్గంలో విజయవంతంగా ముగిసింది. బీసీ సంఘాలు తలపెట్టిన ఈ బంద్ కు అన్ని రాజకీయ పక్షాలు మద్దతు పలకటంతో గ్రామ గ్రామాన బంద్ కొనసాగింది. మిర్యాలగూడ పట్టణంలో తెల్లవారుజామునే బీసీ సంఘాలతో పాటు కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి, వామపక్ష నేతలు ఆర్టీసీ డిపో వద్దకు చేరుకోవడంతో బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. ఒక్క బస్సు కూడా కదలక పోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. విద్యాసంస్థలు వ్యాపార వాణిజ్య సముదాయాలు స్వచ్ఛందంగా మూసివేసి బంద్ కు సహకరించారు. ఆటోలు బైకులు మినహా రవాణా వ్యవస్థ స్తంభించిపోయింది. ప్రభుత్వ కార్యాలయాల వద్దకు చేరుకున్న నాయకులు వాటిని మూసి వేయించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కావాలంటూ ఏళ్లతరబడి సాగిస్తున్న పోరాటానికి కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చినప్పటికీ, కొన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు అడ్డుకొని కోర్టులకు వెళ్లి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకున్నాయని, ఇది చాలా అన్యాయం అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు దక్కించుకునే వరకు ప్రత్యేక తెలంగాణ కోసం జరిగిన ఉద్యమం తరహాలో పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు తిరుమలగిరి అశోక్, మహేష్ గౌడ్, బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, పోగుల సైదులు గౌడ్, చేగొండి మురళి యాదవ్, బంటు రమేష్, దాసరాజు జయరాజు, బంటు కవిత, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పాలకవీదులో ప్రశాంతంగా ముగిసిన బి సి బంద్

**పాలకవీడు, అక్టోబర్ 18(ప్రజా జ్యోతి):**

శనివారం రోజు బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బందుకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో పాలకీడు మండల కేంద్రంలో కాంగ్రెస్ సిపిఎం మద్దతు ప్రకటించి బందు లోపాల్గొన్నారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు బందు చేశారు. అనంతరం పాలకవీడు మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ రిజర్వేషన్ల విషయమై బిజెపి ద్వంద వైఖరిని ఆలంబిస్తుందని ఆయన ఆరోపించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసే విధంగా పార్లమెంట్లో బిల్ పాస్ చేసి చట్టం చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ అమలు అయ్యేంతవరకు బీసీ సంఘాలు ఐక్యంగా పోరాడాలని, సిపిఎం పార్టీ మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపాల్ మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు,బెల్లంకొండ నరసింహారావు, జ్యోతి సిపిఎం పార్టీ నాయకులు దిద్దకుంట్ల పురుషోత్తం రెడ్డి, మాజీ ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, దొరికొండ వెంకటేశ్వర్లు, నన్నే పంగ రమేష్, బీసీ నాయకులు కొండా శ్రీను, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ముగిసిన బిసిల బంద్



వలిగొండ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి)

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లపై రాష్ట్ర వ్యాప్త బంద్ లో బాగంగా మండలకేంద్రంలో కాంగ్రెస్, సిపిఎం పార్టీ, సిపిఐ పార్టీ, బీఎస్పీ పార్టీ, టీడీపీ పార్టీ,పార్టీల ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డు పై ధర్నా చేపట్టి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ బీసీ లకు 42% రిజర్వేషన్లపై కేంద్ర ప్రభుత్వం లోక సభలో తీర్మానం చేసి చట్ట బద్దత కల్పించి వెంటనే రిజర్వేషన్లు అమలుపర్చి స్థానిక సంస్థల ఎన్నికలునిర్వహించాలని కోరారు. బీజేపీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని మెయిన్ రోడ్డుపై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని అన్నారు. ఈ సందర్భముగా రాష్ట్ర వ్యాప్త బీసీ బంద్ లో బాగంగా రాస్తా రోకో నిర్వహించి పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని, చట్ట బద్దత లేని బీసీ లకు 42% రిజర్వేషన్లకై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, రిజర్వేషన్లు అమలుపర్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరతామని అన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మెయిన్ రోడ్డుపై రాష్ట్ర వ్యాప్త బీసీ బంద్ లో బాగంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భముగా పలువురు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లలో బీసీ లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వంద వైఖరి నిర్వహిస్తున్నాయని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని అన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18(ప్రజాజ్యోతి)

:బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై జరిగిన రాష్ట్రవ్యాప్త బంద్ లో భాగంగా శనివారం జిల్లా రవాణా శాఖ కార్యాలయం ఎదుట భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి గౌడిచర్ల సత్యనారాయణ గౌడ్, 13వ వార్డ్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి మహమ్మద్ రఫీ, జానకి రాములు ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు రావాల్సిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసి, బీసీలకు న్యాయం జరిగే వరకు బీసీ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉదృతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు మల్లేష్, కోటి, రాజేష్, ముత్తయ్య, సతీష్, రామచంద్ర, వీరస్వామి, సునీత,విజయ, కాంతమ్మ పాల్గొన్నారు.

## పోచంపల్లిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో "బీసీల బంద్ విజయవంతం"

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి)

తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శనివారం రోజున భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని నేతాజీ చౌరస్తా నుండి అఖిలపక్షం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా ఎంపీడీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి బీసీలకు మద్దతుగా బంద్ ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, వ్యాపార సంస్థలు, పలు సంస్థలు స్వచ్ఛందంగా మూసేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీల బంద్ నుద్దేశించి42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత హైకోర్టు స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకం. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసి ల 42 శాతం రిజర్వేషన్ ఇది ఎవరిపై పోరాటం?

మల్లేపల్లి, అక్టోబర్ 18, ( ప్రజా జ్యోతి):

రాష్ట్రంలో బీసీల 42 శాతం రిజర్వేషన్ పై జరుగుతున్న తెలంగాణ బంద్ లో భాగంగా కొండమల్లేపల్లి మండల పట్టణ కేంద్రంలో అన్ని పార్టీలు కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశాయి. అన్ని పార్టీలు కులాలకు అతీతంగా,మతాలకు అతీతంగా,పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా బందును విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,బిజెపి పార్టీ అధ్యక్షుడు,వారితో పాటు అన్ని పార్టీల మండల స్థాయి నాయకులు,గ్రామస్థాయి నాయకులు,కుల సంఘాల నాయకులు, అన్ని కులాల మండల స్థాయి నాయకులు, గ్రామస్థాయి నాయకులు యువకులు , బీసీ సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు. కానీ వీరందరూ కలిసి ఎవరిపై పోరాటం చేస్తున్నట్టు అని చాలామంది మదిలో మిగిలిపోయిన ప్రశ్నగా మారింది. 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం బీసీ సంఘాలు ఈ కార్యక్రమాన్ని చేపడితే ఈ కార్యక్రమానికి మద్దతుగా తెలంగాణ



రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలపగా అలాగే ప్రతిపక్షంలో ఉన్న బి.ఆర్.ఎస్,బి.జె.పి సహా అన్ని పార్టీలు కూడా మద్దతు తెలిపాయి. అన్ని పార్టీలు సపోర్ట్ చేస్తే మరి బంద్ ఎవరికి వ్యతిరేకంగా జరుగుతుంది? కేంద్ర ప్రభుత్వానిక లేక రాష్ట్ర ప్రభుత్వానిక అసలు పోరాటం ఎవరిపై అనేది చాలామంది మదిలో ఒక ప్రశ్నగా మిగిలిపోయింది. ఈ విషయంపై కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.



## గ్రామం కోసం మానవత్వం చాటుకున్న నిమ్మల శ్రీనివాస్ గౌడ్

అడ్డగూడూరు అక్టోబర్18 (ప్రజా జ్యోతి):

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామానికి చెందిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్ తండ్రి మల్లయ్య తన సొంత ఖర్చులతో 60 వేల రూపాయలు వెల్దేవి నుండి గోవిందపురం(కమ్మ గూడెం)పొలిమేర వరకు రోడ్డు కు మొరంపోసి మానవత్వం చాటుకున్నారు. గత రెండు నెలల నుండి అప్పుడప్పుడు కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో రాకపోకలకు ఇబ్బందిగా మారిన దారిని చూసిన కొంతమంది వ్యక్తులు వారికి సమాచారం అందించగా ప్రజాసేవకే నేనున్నానంటూ.. ముందుకొచ్చిన నిమ్మల శ్రీనివాస్ గౌడ్..గ్రామస్తులు రైతులు పలుమార్లు అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎంత మొరపెట్టుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు వాపోయారు. ఇంతకు ముందు రైతులు,వ్యవసాయ కూలీలు అటుగా వెళ్లాలంటేనే వెళ్లి పరిస్థితి లేకుండే..వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని వడ్ల మార్కెట్ కు ట్రాక్టర్ యజమానులు గుంతలు,మడుగులు,బురద మాయంతో ఉన్న రోడ్డు దారిని చూసి



ప్రజలకు భయమేసేదని గుర్తు చేశారు. ఎన్ని ఊర్లు మారిన మా ఊరు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. నిత్యం కూలీలు వ్యవసాయ పనుల కొరకు వస్తు పోతుంటారని అన్నారు. గ్రామస్తులు, వాహనదారులు వెల్దేవి గ్రామం నుండి ఏ మండలానికి పోదామన్నా రోడ్లు సరిగా లేక ఇబ్బంది పడుతున్నామని అన్నారు. వెల్దేవి నుండి మానాయకుంట,వెల్దేవి నుండి అజింపేట వరకు ఎటు చూసినా రోడ్లతో ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్తులు తెలియజేశారు ఈ సందర్భంగా 60రు"దాత నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉన్న ఊరు కన్నతల్లి అనే నినాదం దృష్టిలో పెట్టుకొని మన ఊరికి ఏదో ఒకటి మంచి పని చేయాలని సంకల్పంతో ముందుకు వచ్చానని అన్నారు. రైతులు,వ్యవసాయ కూలీలు అటుగా వెళ్లే వాహనదారులు ఎలాంటి ప్రమాదాలకు గురికోవద్దని దృష్టితో 20 ట్రిప్పుల మట్టి మొరం పోపియడం చేయడం జరిగిందని అన్నారు. మొరం దాత నిమ్మల శ్రీనివాస్ గౌడ్ కి గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామరైతులు,మహిళలు,కూలీలు,ట్రాక్టర్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లిలో అఖిలపక్షం ఆధ్వర్యంలో "బీసీల బంద్ విజయవంతం"

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 18, (ప్రజా జ్యోతి)
తెలంగాణ స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ శనివారం రోజున భూదాన్ పోచంపల్లి మండల కేంద్రంలోని నేతాజీ చౌరస్తా నుండి అఖిలపక్షం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా ఎంపీడీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి బీసీలకు మద్దతుగా బంద్ ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, వ్యాపార సంస్థలు, పలు సంస్థలు స్వచ్ఛందంగా మూసేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ బీసీల బంద్ నుద్దేశించి42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత హైకోర్టు స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పు వ్యతిరేకం. ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదు. మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తెలంగాణ బంద్ ప్రశాంతం

**బందులో పాల్గొన్న కాంగ్రెస్ , బిఆర్ఎస్ ,సిపిఎం, సిపిఐ, న్యూ డెమోక్రసీ పార్టీలు**

**బీసీ రిజర్వేషన్లు ఆపడానికి బిజెపి ఏ కారణం%-కాంగ్రెస్**

**బీసీ బిల్లుకు బిజెపి అడ్డుపడుతుంది%-%సిపిఎం**

**కాంగ్రెస్, బిజెపి దొందుదొందే %-%బిఆర్ఎస్**





**మునగాల అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)**

మునగాల మండల కేంద్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు కాంగ్రెస్ బిఆర్ఎస్ సిపిఎం సిబిఐ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ప్రశాంతంగా బందు కార్యక్రమాన్ని నిర్వహించారు.

**వామపక్షాల ఆధ్వర్యంలో**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న డిమాండ్తో రాష్ట్రవ్యాప్తంగా బంద్కు మద్దతుగా మునగాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మరియు వామపక్ష పార్టీలు కలిసి బంధు కార్యక్రమాన్ని నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై బిజెపి వంగే వైఖరి ప్రవర్తిస్తుందని అసెంబ్లీలో బిల్లు ఆమోదించి పార్లమెంటుకు పంపిస్తే గవర్నర్ దగ్గర ఆపి రిజర్వేషన్ల అమలును అడ్డుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బీసీలపై ఉన్న చిత్తశుద్ధితో చట్టసభల్లో బిల్లును ఆమోదించి ఆర్డినెన్స్ కూడా జారీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా బిజెపి కావాలని బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతుందని, గవర్నర్ సంతకంతో రిజర్వేషన్ ఆమోదం పొందుతుందని రిజర్వేషన్ ఫైల్ పై సంతకం పెట్టడానికి గవర్నర్ దగ్గర ఆపి బీసీలను బిజెపి మోసం చేస్తుందని సిపిఎం నాయకుడు సీతారాం అన్నారు. ఈ బంద్ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఎలక నరేందర్ రెడ్డి, ఉప్పుల జానకి రెడ్డి, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, ఐఎన్టిఈసి అధ్యక్షులు కాసర్ల శ్రీను,గంధం సైదులు ,పసుపులేటి గోపి, జిల్లే పెల్లి వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము వీధరావు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి,గన్న నరసింహారావు, జిల్లేపల్లి శ్రీను, కాలే సామెల్ , వామపక్ష నాయకులు మెదరమెట్ల వెంకటేశ్వర్లు, బుర్రి శ్రీరాములు ,వెంకటరెడ్డి, సీతారాం, డివైఎఫ్ఐ రవి, నందిగామ సైదులు, మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో .....**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సూచనలతో మునగాల మండల కేంద్రంలో బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు తొగరు రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి దొందు దొందేనని, ఆమోదం కానీ బిల్లును చట్టసభలలో ఆమోదం చేసి పార్లమెంటుకు పంపి హైకోర్టులో చుక్కెదురు చూసిందని, బిజెపి దీనికి అడ్డం పడుతూ ద్వంద్వ వైఖరిని చూపిస్తుందని ఆయన అన్నారు. ఈ బంద్ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, తొగరు శ్రీనివాసరావు,ఉడుం కృష్ణ, వల్లోజు వసంత కుమార్, వల్లోజు నరసింహారావు, లింగంపల్లి నాగబాబు,చీకటి శ్రీను,రోడ్డ శ్రీను, ఆలగడప నాగేశ్వరరావు, చిరంజీవి, మెడిసిన మెట్ల నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల అక్టోబర్ 18 (ప్రజా జ్యోతి)**

మునగాల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఐకెపి సెంటర్లలోనే తమ యొక్క ధాన్యాన్ని అమ్ముకోవాలని, రైతులు పండించే చివరికింజ వరకు ప్రభుత్వం కొనడానికి సిద్ధంగా ఉందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఐఎన్టియుసి డివిజన్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్, కిసాన్ సెల్ బసవయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమ్ము ఈదా రావు, గారు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సామెల్, మట్టయ్య, ఓరుగంటి రవి మరియు కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో నార్కెట్పల్లిలో బందు విజయవంతం

నార్కట్ పల్లి అక్టోబర్ 18( ప్రజా జ్యోతి ): నార్కట్ పల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఇచ్చిన బందు పల్లిపిలుపుమేరకు అఖిలపక్ష పార్టీల, మరియు నార్కట్ పల్లి బీసీ సంఘాల ఆధ్వర్యంలో బందు నిర్వహించడం జరిగింది . ఇట్టి బంధు అన్ని రాజకీయ పార్టీలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సత్తయ్య యాదవ్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తే కొంతమంది దుర్మార్గులు కోర్టులో వేసి రిజర్వేషన్ నిలుపుదల చేయడం దుర్మార్గమైన చర్య అని బీసీలందరూ ఒక్కతాటిపై నిలబడి 42 శాతం వచ్చేవరకు ఉద్యమించాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భక్తుల



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తుల ఊషయ్య మాట్లాడుతూ బీసీలకు న్యాయబద్ధమైన డిమాండ్ 42 శాతం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ఉద్దేశంతో ఇచ్చిందని కోర్టులో నిలిపియడం చాలా బాధాకరమైన విషయమని ఏదేమైనా బీసీ రిజర్వేషన్ల సాధనలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షపార్టీ నాయకులైన ముద్దంనరసింహ గౌడ్, వేముల నరసింహ గౌడ్, ఆందోజు మహేందర్,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న,కుమ్మరి శంకర్, తెలుగుదేశం పార్టీ నాయకులు లింగాల యాదయ్య, చెన్నారపు సత్తయ్య, చింతా లక్ష్మణ్, బి ఆర్ఎస్ నాయకులుఆర్ఎస్ నాయకులు దుబ్బాక శ్రీధర్, పుల్లెంల వెంకట్, వడ్డేపల్లి నాగరాజు, మంద సుధాకర్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మేడబోయిన శ్రీనివాస్ యాదవ్, పాల్వాయి భాస్కరరావు, బేక్కంటి గణేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

బేతెస్థ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

నేరేడుచర్ల అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి) నేరేడుచర్ల మండల కేంద్రం లోని రాంపురంలో ఇటీవల కాలంలో ప్రమాద వశత్తు కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో శ్రీరాముల వెంకటేశ్వర్లు నాగమ్మ ఇల్లు లోపల వస్తువులు, దుస్తులు, మొత్తం కాలి బూడిదై దాదాపు యాభై లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగిందనీ,ఈ సందర్భంగా రాపోల్ నవీన్ మాట్లాడుతూ వీళ్ళు నిరుపేద కుటుంబం వారి యొక్క స్థితి గతులు చూసి హృదయం కలిచివేశిందని పేద కుటుంబం రెక్కడితేనే డొక్కాడుద్దని, చాలా విచారం వ్యక్తం చేశారు.శ్రీరాముల వెంకటేశ్వర్లు పాపను సూర్యాపేట హాస్టల్ లో చేర్పించడానికి వెళ్లగా భార్య నాగమ్మ కూలిపనులకు వెళ్లిందని, వారికి నలుగురు సంతానం ఇద్దరు అబ్బాయిలు, ఇద్దరు అమ్మాయిలు పెద్ద పాప శ్రావణి (20),గోపి (18) సంధ్య (14) చిన్న బాబు అశోక్ (10) కాగా చిన్న బాబు బజారులో పిల్లలతో ఆడుకుంటున్నారు అనీ, దేవుని వలన ఎవరికీ ప్రాణ హాని జరుగలేదని అన్నారు.ఈవిషయం తెలుసుకున్న బేతెస్థ పౌండషన్ చైర్మన్ దుర్గం కరుణ శ్రీ ప్రభాకర్ దుప్పట్లు, దుస్తులు, బియ్యం,కిరాణా నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో రాపోల్ నవీన్, మాతంగి పీటర్, బుడిగే నాగరాజు, పోలకట్ల ధర్మయ్య, తక్కెళ్ళ నాగార్జున పాల్గొన్నారు



# అడవి జంతువులతో ప్రజలు అప్రమత్తం

## - ఎస్ఐ భాస్కర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**

మండల పరిధిలోని ప్రజలు అడవి జంతువులతో అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ భాస్కర్ రెడ్డి సూచించారు. భూదాన్ పోచంపల్లి




మండల పరిధిలోని పిల్లయిపల్లి నుండి దేశముఖి గ్రామానికి వెళ్లే మార్గంలోని బి.ఎస్సి.పి.ఎల్ కంపెనీ పరిసర ప్రాంతంలో చిరుత పులి అడుగులుగా అనుమానస్పదంగా కనిపించగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారు వచ్చి, అట్టి అడుగులను పరిశీలించి, అవి అడవి జంతువు అడుగులుగా గుర్తించడం జరిగింది. కానీ చుట్టూ పక్కల తిరుగు ప్రజలు, అలాగే రాత్రి సమయంలో బయటికి వేళ్ళు వారు జాగ్రత్తగా ఉండవలెను అని ఎస్ఐ హెచ్చరించారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18(ప్రజాజ్యోతి):**





రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణరెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని కుప్పిరెడ్డిగూడెం 10వ వార్డు,రాయిని గూడెం 11వ వార్డులోని 1,2 ఐకెపి కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులు ఐకెపి కేంద్రాల్లో రైతులు వరి ధాన్యాన్ని విక్రయించి గ్రేడ్ వన్ 2,389, సాధారణ రకం 2,369, మద్దతు ధరను పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ అంజద్ అలీ,మాజీ కౌన్సిలర్ బైరు శైలేందర్ గౌడ్,తంగేళ్ల కరుణాకర్ రెడ్డి,చింతమల్ల రమేష్,చింత వెంకన్న,ఎల్గూరి వీరయ్య గౌడ్,కుప్పిరెడ్డి గూడెం ఐకెపి కేంద్రం నిర్వాహకులు చెరుకుపల్లి ఉప్పమ్మ,కట్టా రాజేశ్వరి,సందీప్,కనుక కవిత,కనుకు సునంద,కనుకు రమణ, రాయినిగూడెం 1ఐకెపి కేంద్రం అధ్యక్షురాలు ఆవు దొడ్డి గౌతమి,ఆర్పీ ఫణిమా,కార్యదర్శి కె,మంగమ్మ,రాయన గూడెం ఐకెపి 2 అధ్యక్షురాలు వినోద,ఆర్పీ శిరీష,సునీత,కొప్పుల రజిత,మోదుగులక్ష్మి, మంద రామిరెడ్డి, నారాయణ వీరారెడ్డి, కొప్పుల వెంకటరెడ్డి, మాలే శ్రీనివాస్ రెడ్డి, గుర్రం నాగార్జున రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి,యలగబోయిన మధు,మద్ది నాగరాజు,ఎర్రయ్య,ఎల్గూరి వెంకటేష్,టీఎంసీ శ్వేత,సివో సువర్ణ,ఏఈఓ స్వాతి,శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ట్రాక్టర్ స్కూటీ ఢీకొని మహిళా ఏఎన్ఎం మృతి

**వలిగొండ అక్టోబర్ 18(ప్రజాజ్యోతి ప్రతినిధి)**



ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ స్కూటీ ఢీకొని మహిళా ఏఎన్ఎం మృతిచెందిన ఘటన మండలంలోని వర్కట్ పల్లిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మండలకేంద్రానికి చెందిన పోలేపాక ( దేవరాయ) సుజాత (43) అను ఆమె వృత్తి రీత్యా వర్కట్ పల్లిలోనీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏఎన్ఎం గా విధులు నిర్వర్తిస్తున్నారు.ఉదయం ఇంటి నుండి బయలుదేరి ఆసుపత్రిలో విధులు ముగించుకొని తన కుమారున్ని దేవన్స్ ను తీసుకొని స్కూటీపై ఇంటికి తిరిగి వస్తుండగా ఆసుపత్రి సమీపంలో ప్రమాదవశాత్తు అజాగ్రత్తగా నడుపుతూ ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొని తలకుపై నుండి ట్రాక్టర్ టైర్ వెళ్ళడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు.కుమారునికి కాలు విరిగి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన గ్రామస్థులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనా స్థలానికి వెళ్లి పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఆసుపత్రికి తరలించి కుటుంబసభ్యులు ఇచిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ తెలిపారు.

# బీసీ బంద్ ప్రశాంతం, అఖిలపక్షం నాయకుల ప్రదర్శన, రాస్తారోకో లు

**చౌటుప్పల్, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి ) :**




తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం



రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం చౌటుప్పల్ లో బంద్ ప్రశాంతంగా జరిగింది. పట్టణంలో బీసీ యాక్షన్ కమిటీ ప్రతినిధులతో పాటు కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, టిడిపి తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక అంబేద్కర్ తదితర మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వలిగొండ రోడ్డు నుండి బస్టాండ్ వరకు ర్యాలీగా వచ్చి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. బీసీ సమాజానికి రాజ్యాంగబద్ధమైన హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీసీ జేఏసీ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. అన్ని పార్టీల అఖిలపక్షం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులతో పాటు బీసీ యువజన సంఘం అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్, బీసీ జాక్ నాయకులు చిలకల శ్రీనివాస్ యాదవ్, బీసీ విద్యార్థి సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బండిగారి శ్రీధర్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఆదిములం శంకర్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి మరియు మహిళా సంఘాల కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు.

# కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం అమ్మి గిట్టుబాటు ధరను పొందాలి

### – వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన చైర్మన్ లు వెంకటయ్య, దామోదర్ రెడ్డి లు

చౌటుప్పల్, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి ) : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్మి గిట్టుబాటు ధరను పొందాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డిలు తెలిపారు. మండలంలోని తాళ్ల సింగారం, మందోల్లగూడెం, ఎస్ లింగోటం, నేలపట్ల గ్రామాలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను, జై కేసారం గ్రామంలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ను సంఘం చైర్మన్ దామోదర్ రెడ్డి తో కలిసి ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని శుభ్రపరచుకొని రాళ్లు, మట్టి పెడ్డలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. తేమశాతం 17 లోపు వచ్చేటట్లు తమ ధాన్యాన్ని ఎండబెట్టుకోవాలన్నారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389 లు, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 లు మద్దతు ధర ప్రభుత్వము చెల్లిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఏఓ ముత్యాల నాగరాజు, ఆర్ఐ కొప్పుల సుధాకర్ రావు, అసిస్టెంట్ రిజిస్టర్ కే సురేష్, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సంఘం డైరెక్టర్లు బోరం నర్సిరెడ్డి, దుర్గ కృష్ణ, చెన్నగోని అంజయ్య, పబ్బతి వెంకటయ్య, దొడ్డి శ్రీశైలం, ఏఎంసీ డైరెక్టర్లు సంజీవరెడ్డి, ఢిల్లీ చంద్రకళ, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, సంఘం కార్యదర్శి వై రమేష్, కొనుగోలు సిబ్బంది పాల్గొన్నారు.



# న్యాయ శిబిరం ను వినియోగించుకోవాలి : జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి

**చౌటుప్పల్, అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి ) :**




చౌటుప్పల్ ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ శిబిరం ను వయోవృద్ధులు వినియోగించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి మహతి వైష్ణవి తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన న్యాయ శిబిరం ను శనివారం జడ్జి మహతి వైష్ణవి ప్రారంభించారు. ఈ శిబిరంలో ప్యానల్ న్యాయవాదిగా ఉడుగు శ్రీనివాస్ గౌడ్, ప్యానల్ లీగల్ వాలంటీర్ గా ఎండి గౌస్ ను నియమించారు. డివిజన్లోని ఐదు మండలాల వయోవృద్ధులు తమ పోషణకు సంబంధించి ఈ న్యాయ శిబిరం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పరిపాలన అధికారి డి శ్రీనివాస్ కుమార్, మండల తహసీల్దార్ వీరాబాయి, గిర్దావర్లు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్ రావు, కన్సోలేషన్ ఆఫీసర్ ముత్యాల సత్తిరెడ్డి, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మఠంపల్లి లో అఖిలపక్షం ఆధ్వర్యంలో బీసీల బంద్ విజయవంతం

**మఠంపల్లి అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**



మఠంపల్లి మండల కేంద్రంలో బీసీ జేఏసీ కన్వీనర్ జాల కిరణ్ యాదవ్ అఖిలపక్ష పార్టీ, వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో బీసీ బందుకు విశేష స్పందన లభించింది.ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కే వరకు పోరాటం ఆగదని,బీసీల న్యాయమైన హక్కుల పరిరక్షణ కోసం,చట్టబద్ధత కోసం తెలంగాణ బీసీ సంఘాల జేఏసీ పిలుపునిచ్చిన 'తెలంగాణ బంద్ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా కొనసాగిందని న్యాయమైన డిమాండ్లు,స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని,బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం చట్టం చేసి, రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో వివిధ పార్టీల కుల సంఘాల నాయకులు,వికలాంగుల హక్కుల సంగం రాష్ట్ర నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుడు శివరాం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మఠంపల్లి అక్టోబర్ 18 (ప్రజాజ్యోతి)**



మఠంపల్లిలో భవన నిర్మాణ కార్మికుడు గండికోట శివరాం కుమార్ మృతి చెందారు ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని సిఐటియు డిమాండ్ చేశారు. మఠంపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు గండికోట శివరాం కుమార్ (27) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.ఈ విషయం తెలిసిన భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సయ్యద్ రన్ మియా మరియు సిఐటియు భవన నిర్మాణ కార్మికుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి కందుల నాగలక్ష్మి,శివరాం కుమార్ కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణ ఆర్థిక సాయం చేయాలని కోరారు.రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంలో కార్మికుల భద్రత లోపిస్తోందని,ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కమిటీ సభ్యులు కామల్ల కాంతమ్మ, కోశాధికారి మామిడి నాగరాజు, నిర్మల, మంగ, అమల, రోజా రాణి, వెంకటమ్మ, వీరమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో కూడా విజయవంతమైన బంద్ కార్యక్రమం

**మఠంపల్లి సెప్టెంబర్ 18 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్టంలో బీసీలకు రిజర్వేషన్ 42%ఇవ్వాలని రాష్టం వ్యాప్తంగా అన్ని పార్టీలు బంద్ పిలుపు సందర్భంగా శనివారం మఠంపల్లి మండలం భీల్యా నాయక్ తండాలో ప్రాథమిక స్కూల్ బంద్ చేయాలనీ హెడ్ మాస్టర్ కు వినతి పత్రం అందజేశారు.ఉమ్మడి భీల్యా నాయక్ తండా కాంగ్రెస్,బిజెపి నాయకులు మాట్లాడుతూ వెంటనే బీసీ సహోదరులు కు 42%రిజర్వేషన్ ఇవ్వాలని అన్ని పార్టీ లు బాధ్యత తో బంద్ ను విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రములో కాంగ్రెస్ పార్టీ నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ బానోతు బాబు నాయక్,



బిజెపి గిరిజన మోర్చా నాయకులు బానోతు రంగా నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ నాయకులు బానోతు రాముడు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు మోతిలాల్ నాయక్, మరియు గ్రామా యూత్ నాయకులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల పై నిర్లక్ష్యం వహిస్తున్న ఎక్సైజ్ అధికారులు

**చండూరు అక్టోబర్ 18 ( ప్రజా జ్యోతి):**



మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు ప్రజలు, యువత మద్యం కు బానిస కావద్దని తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే ఎన్ని జాగ్రత్తలు తీసుకున్న బెల్ట్ షాపుల నుండి మద్యం విచ్చలవిడిగా గ్రామలకు తరలి వెళ్తున్న ఎక్సైజ్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఎక్సైజ్ అధికారుల ను వివరణ కోరగా మాకు పని పాట లేదు అంటూ నిర్లక్ష్యం సమాధానం చెబుతున్న అధికారులు.

# ఒకవైపు అడ్డుకుంటూ.. మరోవైపు బంద్‌లో పాల్గొంటారా?:

**హైదరాబాద్,**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బీజేపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రిజర్వేషన్ల అమలును అడ్డుకున్నదే బీజేపీ అని, ఇప్పుడు అదే పార్టీ బంద్‌లో పాల్గొ ంటూ డ్రామాలు ఆడుతోందని ఆమె ఘాటుగా విమర్శించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఈరోజు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ బంద్‌కు మద్దతుగా మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌తో కలిసి రేత్‌ఫైల్ బస్టాండ్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ బీజేపీ తీరుపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో పూర్తి చిత్తశుద్ధితో ఉందని కొండా సురేఖ స్పష్టం చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము చట్టసభల్లో బిల్లును ఆమోదించి, ఆర్డినెన్స్ కూడా జారీ చేశాం. గవర్నర్ గారు ఒక్క సంతకం పెట్టి ఉంటే ఈ సమస్యే ఉండేది కాదు. కానీ, బిల్లును ఆపాలనే కుట్రతోనే దానిని కేంద్రానికి పంపారు" అని ఆమె ఆరోపించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం ప్రభుత్వం జీవో జారీ చేస్తే, బీజేపీ నేతలే కోర్టుకు వెళ్లి దానికి అడ్డుపడ్డారని ఆమె గుర్తుచేశారు. ఒకవైపు చట్టపరంగా అడ్డంకులు సృష్టిస్తూ, మరోవైపు ఇప్పుడు బీసీల కోసం చేపట్టిన బంద్‌లో పాల్గొనడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మంత్రి కొండా సురేఖ విమర్శించారు.

# కాంగ్రెస్‌కు సీపీఐ సంపూర్ణ మద్దతు

## కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు అండగా ఉంటామని ప్రకటన

## హైదరాబాద్ మక్దూం భవన్‌లో టీపీసీసీ చీఫ్, సీపీఐ ముఖ్య నేతల భేటీ

## బీజేపీ ప్రమాదకర శక్తిగా మారిందన్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**హైదరాబాద్,**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ పార్టీకి దాని మిత్రపక్షమైన సీపీఐ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతు ఇవ్వాలని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన విజ్ఞప్తికి సీపీఐ నేతలు సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మక్దూం భవన్‌లో ఇరు పార్టీల నేతలు సమావేశమయ్యారు.ఈ భేటీలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ నాయకులు కె.నారాయణ, చాడ వెంకట్ రెడ్డి తదితర ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు, బీసీ బంద్ నిర్వహణ అంశాలపై వీరి మధ్య ప్రధానంగా చర్చ జరిగింది. గౌడ్ మాట్లాడుతూ, "మిత్రపక్షాల ఐక్యతే మా బలం. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సీపీఐ మద్దతుగా నిలు స్తోంది. ఈ స్నేహం భవిష్యత్తులోనూ కొనసాగుతుంది. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలవబోతున్నారు" అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూ నంనేని సాంబశివరావు మాట్లాడుతూ, కాంగ్రెస్‌తో తమ పొత్తు 2023 నుంచి కొనసాగుతోందని గుర్తుచేశారు. "మహేశ్ కుమార్ గౌడ్ మా మద్దతు కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అండగా ఉంటూనే, అవస రమైనప్పుడు నిర్మాణాత్మక సూచనలు ఇస్తున్నాం" అని తెలిపారు. బీజేపీ దేశానికి ప్రమాదకర శక్తిగా మారిందని, బీఆర్ఎస్ బీజేపీకి అనుబంధ సంస్థగా మారే ప్రమాదం కనిపిస్తోందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. అందుకే కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్నామని స్పష్టం చేశారు.

**మంటలను అదుపులోకి తీసుకువచ్చిన అగ్నిమాపక సిబ్బంది**

ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఎంపీల నివాస సముదాయమైన బ్రహ్మపుత్ర అపార్ట్‌మెంట్స్‌లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.